
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 8 డిసెంబర్ 2024 | 12 పేజీలు



# జోరుగా ధాన్యం కొనుగోళ్లు



- కోనరావుపేట మండలంలోని రెండు సొసైటీల ద్వారా వరి ధాన్యం సేకరణ
- చివరి దశకు కొనుగోలు



సూర్య కోనరావుపేట



మండలంలో ఖరీఫ్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణ రెండు సొసైటీల మధ్య జోరుగాకొనసాగింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన22 రోజుల్లోనే దాదాపు 90శాతం ధాన్యంసేకరించారు. మండలంలోని కొలనూర్ ,కోనరావుపేట రెండు సొసైటీల ద్వారా వరి ధాన్యాన్ని త్వరితగతిన సేకరించగలిగారు. కొలనూర్ సొసైటీ ద్వారా 1 లక్షల 38వేల 740 బస్తాలను 63,063 క్వింటాళ్లను 1128 మంది రైతుల వద్ద నుంచి ధాన్యం తూకంవేసినట్లు ప్యాక్స్ చైర్మన్ రామ్మోహన్ రావు తెలిపారు. అదేవిధంగా కోనరావుపేట సొసైటీ ద్వారా రెండు లక్షల 87 వేల 589 బస్తాలను 1లక్ష 14 వేల ఎనభై మూడు క్వింటాళ్ల వరి ధాన్యం 1547 రైతుల వద్ద నుంచిసేకరించినట్టు ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ తెలిపారు.రెండు సొసైటీలకు లారీల పంపకంలో చొరవ చూపి లారీలను త్వరితగతిన పంపడంతో ధాన్యం సేకరణ త్వరితగతిన జరిగింది. 2లో

### దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు

## స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం

-హాజరైన ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్



సూర్య రాజన్న సిరిసిల్ల

దివ్యాంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆద్వర్యంలో రూ. 4.5 కోట్లతో మెడికల్ కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరై శనివారం ప్రారంభించారు. (మిగతా 2లో)

## ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే కోడెల పంపిణీ

- అవకతవకలు జరిగాయనే వార్తల్లో నిజం లేదు జరగలేదు
- కుట్ర పూరితంగా తప్పుడు వార్తలు ప్రచారం
- పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

సూర్య వేములవాడ



వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారమవుతున్న తప్పుడు వార్తలను మంత్రి సురేఖ ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో



భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి (మిగతా 2లో)

# జోరుగా ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు ఇబ్బందులు కాకుండా ధాన్యం కుప్పల వద్దపడిగాపులు కాయాల్సిన పరిస్థితి లేకుండా త్వరితగతిన సేకరించారు.రెండు సొసైటీలమొత్తం 4లక్షల 26 వేల 329బస్తాలకు గాను 1లక్ష 77 వేల 146క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించినట్లు వారు పేర్కొన్నారు. 90 శాతం వరి ధాన్యం సేకరించినట్లుతెలిపారు. వారం రోజుల్లోధాన్యం సేకరణ మండల వ్యాప్తంగా పూర్తవుతుందని వారు పేర్కొన్నారు.

**- రైతుల సహకారంతోనే కొనుగోళ్లు**

**కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు.**

కొలనూర్ సొసైటీ ద్వారా ధాన్యంసేకరణ రైతులు సహకారంతోనే సేకరించగలిగాం.రైతులు సీరియల్‌ఎలాంటి గొడవ జరగకుండా ధాన్యం సేకరించే విధంగా సహకారంచేయడంతో ధాన్యాన్ని త్వరితగతిన స్వీకరించగలిగాం. రైతుల సహకారం ఉంటే సాధ్యం కానిది ఏది ఉండదు.

**-25రోజుల్లోనే 90శాతం ధాన్యాన్ని సేకరించాం.**

**కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య**

కేవలం 25 రోజుల్లోనే 90 శాతం ధాన్యాన్ని కోనరావుపేటసొసైటీ ద్వారా సేకరించగలిగాం. రైతులు ధాన్యాన్ని శుభ్రపరచి తేమ శాతం వచ్చేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడంతో త్వరితగతినధాన్యాన్ని సేకరించగలిగాం. రైతులు సహకరించడంతోనే 90 శాతం ధాన్యాన్ని కేవలం 25 రోజుల్లోనే సేకరించాం.

# ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే కోడెల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్డు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాలపై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిదని మంత్రి అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వార్తలు వట్టి పుకార్లను మంత్రి సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించమని సంబంధిత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ ఉన్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# యన్.సి.ఆర్.టి.ఇ. నేషనల్ కాన్ఫరెన్స్‌కి ఎంపికైన పారమిత ఉపాధ్యాయుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

13వ జాతీయ సదస్సులో ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అప్రోచ్‌పై తన పరిశోధనా పత్రాన్ని సమర్పించడానికి స్థానిక కరీంనగర్ పట్టణంలోని పారమిత విద్యాసంస్థల సీనియర్ ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ హెడ్ లలిత్ మోహన్ సాహును యన్.సి.ఆర్.టి.ఇ ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ టి.యస్.వి .రమణ తెలిపారు. గణిత విద్యపై యన్.సి.ఆర్.టి.ఇ న్యూఢిల్లీలో జనవరి 2–4, 2025 మధ్య నిర్వహించబడుతుంది. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ జాతీయ సదస్సును సైన్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో విద్యా శాఖ, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యన్.సి.ఆర్.టి.ఇ) నిర్వహించడం జరిగింది. ప్రముఖ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి. యన్.ఇ.పి. 2020 (జాతీయ విద్యా విధానం) పాఠశాల పిల్లల కోసం జాతీయ కరికులం ఫ్రేమ్‌వర్క్ 2023 ఆధారంగా వినూత్న బోధనా పద్ధతులు, మూల్యాంకన పద్ధతులు, బోధన, నేర్చుకునే



గణితానికి అత్యాధునిక విధానాలను అన్వేషించడం సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం. జాతీయ సదస్సులో ప్రదర్శన కోసం సాహు తయారు చేసిన పరిశోధనా పత్రం "కారకాల అధ్యయనం కింద ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్-ఆధారిత అభ్యాస విధానం ద్వారా పైలోటాక్సీ మరియు ఫైబొనాక్సీ సీక్వెన్స్‌తో దాని సహసంబంధాన్ని ప్రభావితం చేస్తుంది. థీమ్ గణిత విద్యలో ఇంటర్ డిసిప్లినరీ విధానాలు. జాతీయ విద్యా విధానాన్ని సమలేఖనం చేస్తూ, పాఠశాల పాఠ్యాంశాల్లో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా సైన్స్ మరియు గణిత అభ్యాసాన్ని ఎందుకు, ఎలా ఏకీకృతం చేయాలనే దానిపై ప్రధాన పరిశోధనా అధ్యయనం దృష్టి సారించింది.ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, స్కూల్‌తో సహా వివిధ సైన్స్, మ్యాథమెటిక్స్ అంశాలపై స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (యస్.సి.ఆర్.టి.ఇ) నిర్వహించిన స్టేట్ సైన్స్, మ్యాథమెటిక్స్ సెమినార్‌లో సాహు ఇప్పటికే అనేక పేపర్‌లను సమర్పించారు.ఇన్నోవేషన్ హబ్, సైన్స్, వేద గణితం, సంగీతాన్ని బోధించడంలో 25 సంవత్సరాలకు పైగా వృత్తిపరమైన అనుభవం ఉన్న శిక్షణ పొందిన PBL రిసోర్స్ పర్సన్ సాహు, ఒక దశాబ్దం పాటు పాఠశాలల పరమిత సమూహంలో ప్రాజెక్ట్ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసాన్ని అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 30,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు,పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు జాతీయ సదస్సు కి ఎంపికైన ఉపాధ్యాయున్ని ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, రమణ, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# కనుల పండువగా సుబ్రహ్మణ్య స్వామి కల్యాణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సుబ్రహ్మణ్య స్వామి జన్మదినం సందర్భంగా శనివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన వల్లీదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారల కళ్యాణ వేడుకలు వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణలు, కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారలకు ఒడి బియ్యం, చీర సారెలు, కట్నకానుకలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మన్, ఆలయ కమిటీ బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, రాచమల్ల ప్రసాద్, పల్లెర్ల శ్రీనివాస్ , తొడుపునూరి వేణు గోపాల్ , కార్పొరేట్ వంగళ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులు,ట్రాన్స్ జెండర్లకు

# స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బంక్ లో దాదాపు 24 మంది దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల కు ఉపాధి కల్పించామని తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు ఇదే బంక్ నుంచి పెట్రోల్, డీజిల్ ఇక్కడే కొనుగోలు చేయాలని కోరారు. ఈ బంక్ దేశం, రాష్ట్రంలోనే మొదటిదని చెప్పారు. దివ్యంగులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. బంక్ ప్రారంభించేందుకు కృషి చేసిన కలెక్టర్ ను అభినందించారు.

# పారదర్శకంగానే రాజన్న కోడెల పంపిణీ

**- ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి**

**సూర్య వేములవాడ:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమంగా విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ఖండించారు.దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులకు ప్రీతిపాత్రమైన మొక్కు అయిన కోడె సమర్పణ వలన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో జగిత్యాల రోడ్డులోని అద్దె కోడెల నిర్వహణ కోసం ఒక గోశాల,రెండవది తిప్పాపురంలో గోశాల నిర్వహించబడుతుందని తెలుపుతూ, భక్తుల కోడె మొక్కు కొరకు 200 కోడెలు మినహా మిగత భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మేలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ మార్గదర్శకాలను రూపొందించి, పక్కాగా రైతులకు మాత్రమే ఉచితంగా పంపిణీ చేశామన్నారు. మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం, ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున ఇస్తున్న విషయాన్ని ఈఓ కె వినోద్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ మధ్యనే దేవాదాయ శాఖ అనుమతి తో కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్డు, తాగునీటి వసతి కోసం అభివృద్ధి పనులను ప్రారంభించామని ఈఓ వెల్లడించారు.దేవస్థానం గోశాలలో కోడెల పంపిణీ దేవాదాయ శాఖ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేస్తారని ఈఓ తెలుపుత, ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అన్ని పారదర్శకంగానే కోడెల పంపిణీ జరిగిందని తెలియజేశారు.సరిగా కొనసాగేలా, అభివృద్ధికి సిబ్బంది పనిచేయాలని సూచించారు. దీని అభివృద్ధితో మీ అందరికీ ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో సిఎం కప్ క్రీడలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



సిఎం కప్ క్రీడలు శనివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభమయ్యాయి. క్రీడలను హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల పట్ల యువతి, యువకులు ఆసక్తి కనపరచాలని, క్రీడలతో మంచి క్రమశిక్షణ అలవర్చుకోవచ్చని, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు. అనంతరం కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని తూర్పాటి సునీత, మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, మున్సిపల్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, అంజయ్య, ఎస్జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు రేణుక, భాగ్యలక్ష్మి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యావేత్తకు అవకాశం ఇవ్వండి

**- వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ**
**- సిరిసిల్ల, వేములవాడ గ్రంథాలయాల్లో ఊట్కూరి రవీందర్ రెడ్డి ప్రచారం**

**సూర్య సిరిసిల్ల**

ఉద్యోగ, నిరుద్యోగ విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి రానున్న కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన సోదరుడు ఊట్కూరు రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రం, వేములవాడలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రం లోకి గ్రంథాలయాలకు వచ్చి చదివుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు నమోదు చేసుకొని పట్టభద్రులు డిసెంబర్ 9 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసిగెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## హ్యాండ్లుమ్ అవశ్యకత, చేనేత కార్మికుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు

**- జిల్లా స్థాయిలో పెద్ద లింగాపూర్ జడ్పి హై స్కూల్ విద్యార్థినికి ద్వితీయ స్థానం**
**- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా జ్ఞాపిక అందజేత**

**సూర్య.ఇల్లంతకుంట**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల జిల్లా స్థాయి హ్యాండ్లూమ్ ఆవశ్యకత, చేనేత కార్మికుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో మండలంలోని పెద్ద లింగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న బి.హారిక జిల్లాస్థాయి ద్వితీయ స్థానం సాధించింది. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో వ్యాసరచన పోటీలో జిల్లాస్థాయి విజేతగా నిలిచిన



హారికకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యంలు, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో జ్ఞాపికను అందజేశారు. జ్ఞాపిక పెద్ద లింగాపూర్ పాఠశాలకు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హారికను అభినందిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన స్థానాలను సాధించి ఊరికి, పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కొనియాడారు.

## ఆటోవాలాల ఆందోళన

**- రోడ్డుపై బైఠాయించి నిరసన వంటావార్పు**
**- ప్రభుత్వ ఆదుకోవాలని వేడుకోలు**

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల ఆటో యూనియన్ సభ్యులు మండల కేంద్రంలోని తెలంగాణ స్తూపం వద్ద ఆదర్శ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కామారెడ్డి -సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.ప్రధాన రహదారిపై బంధు పాటించి రాస్తారోకో నిర్వహించారు. దమ్మన్నపేట పెద్దమ్మ స్టేజి వద్ద కామారెడ్డి- కరీంనగర్ ప్రధాన రహదారిపై వంటావార్పు నిర్వహించి రోడ్డుపై ఆటో డ్రైవర్లు భోజనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు గిరాకీలు తగ్గాయని తాము ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 50వేల జీవన భృతి ఇవ్వాలని, ఆటోలను నమ్ముకుని జీవిస్తున్న తమను ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఇబదుల్లఖాన్,ఉపాధ్యక్షుడు గుడికాడి మహేష్, ఈరాబోయిన భాను, సుందరగిరి శంకర్, బాల బూదయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజయ్య, శ్రీను, షబ్బీర్, కిషన్ గౌడ్, మచ్చేందర్, ఆటోవాలాలు తదితరులు పాల్గొన్నారు.

## గాలిపల్లి జడ్పి హెచ్ ఏస్‌లో సీఎం కప్ క్రీడలు

**సూర్య.ఇల్లంతకుంట**



రాష్ట్ర ప్రభుత్వం ప్రాతీష్టత్మాకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గాలిపల్లి గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గ్రామస్థాయి పోటీలను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మేకల పావని ప్రారంభించారు. గ్రామీణ స్థాయి నుండీ రాష్ట్రస్థాయిలో కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, అట్లాటిక్స్ క్రీడల ద్వారా క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎం కప్ పోటీలన్నారు. 80 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు,ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 9నుండీ 19 వరకు మండల స్థాయి కి ఎంపిక అవుతారని, మండల స్థాయి నుండీ జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. గ్రామపంచాయితీ కార్యదర్శి అనీల్, ఉపాధ్యాయ బృందం, పి ఇ టి సాన బాబుతోపాటు గ్రామస్తులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి**



పర్యావరణ పరిరక్షణ కోసం పరిపడే పకృతి ప్రేమికులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ జన్మదినం సందర్భంగా బిఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ జడ్పీటీసీ లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకేల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల భాస్కర్ రెడ్డి, గుంటి శంకర్ నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ఐరెడ్డి మల్లారెడ్డి, ముద్దం రవి, భీమీనతిని రమేష్, మాజీ సర్పంచ్ చిందం రమేష్, వర్ధవెల్లి మాజీ సర్పంచ్ అరేపల్లి రాజు, కట్ట లింగయ్య, హైమద్ హుస్సేన్, కమలాకర్,రాజు,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పూస్తే మట్టెలు వితరణ

**సూర్య ముస్తాబాద్**



గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వేంకటేశ్వర్ రావుల సహకారముతో నమాపూర్ గ్రామానికి చెందిన యరపు భారతి దుర్గయ్య దంపతుల కూతురు అఖిల వివాహానికి పూస్తే మట్టెలు, పట్టు చీర అంజన్ రావు, శ్రీధర్ ఆధ్వర్యములో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో బొప్ప శ్రీధర్, తాండ్ర గిరి రావు, అంజన్ రావు, విద్యాసాగర్ రావులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెలు దుర్వినియోగంకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

**- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయం ఎదుట ధర్నా**

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి కోడెల దుర్వినియోగించిన వరంగల్ జిల్లా గీసుకొండలోని శ్రీ రాజేశ్వర సొసైటీపై విచారణ జరపి వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆరెస్ ఆధ్వర్యంలో ఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అనంతరం ఈవో వినోద్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, నీలం శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,వెంగళ శ్రీకాంత్ గౌడ్, రాంబాబు, దేవరాజు, రాధాకిషన్ రావు, మాజీ ఉప సర్పంచ్ పసుల అంజి, వాసాల శ్రీనివాస్, పెరుమాండ్ల రవి, పోతు అనిల్, సత్యనారాయణ రెడ్డి, మైలారాం రాము, పైడి శ్రీనివాస్, చేపూరి రవీందర్, వెంకట సాయి, శీలం విజయ్ యాదవ్, సయ్యద్ ఉమర్, మహ్మద్ అసద్, ప్రేమ్ చారీ, భాస్కర్, వంశీ,సందీప్, గుడిసె అరుణ్, వంగ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## విదేశాల్లో దాచిన నల్లధనాన్ని వెలికి తీయాలి

**- చాడ వెంకటరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**




దేశంలో కార్పొరేట్ సంస్థలు సహజ వనరుల్ని కొల్లగొ ట్టుకొని విదేశాలకు నల్లధ నాన్ని తరలించిన దానిపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సిరిసిల్ల సిపిఐ కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ఈ పార్లమెంటు వ్యవస్థ నడవాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా పాలకులు కృషి చేయాలని, ఈ దేశంలో నరేంద్ర మోడీ కనుసన్నా లలో కార్పోరేట్ సంస్థలు సహజ వనరుల్ని కొల్లగొట్టుకొని నల్ల డబ్బును విదేశాల్లో బద్ధపరచుకున్నారని అన్నారు.బడా బాబులకు కొమ్ముకాస్తున్న నరేంద్ర మోడీ నల్లధనాన్ని బయటకి తీస్తానని చెప్పిన మాటలు ఉత్తదేనని అన్నారు.ఆదాని, అంబానీలలో మోడీ విదేశాల్లో దాచిన ధనాన్ని వెలికి తీసేలా జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి నిజనిర్ధారణ చేయాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇల్లంతకుంటలో కొండ చిలువ కలకలం

**సూర్య. ఇల్లంతకుంట**



మండలకేంద్రమైన ఇల్లంతకుంటలో కొండ చిలువ కలకలం రేపింది. శనివారం ఇల్లంతకుం టలోని 1 వ వార్డులోని ఓ గృహంలోకీ దూరెందుకు ప్రయ త్నించగా అటుగా వెళ్తున్న స్థానికులు కొండ చిలువను చూసి కర్రలతో కొట్టి హతమార్చారు.దీంతో కొండచిలువను చూసి ఎటు వైపుగా వచ్చిందోనని భయాందోళనకు గురి అయ్యారు. హతమార్చిన విషయం తెలువగానే ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి తిరు కళ్యాణం

## - భక్తులచే పాలాభిషేకం - అన్న ప్రసాద వితరణ

**సూర్య-కోరుట్ల**



పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతీ దేవాలయంలో శనివారం సుబ్రహ్మణ్య స్వామి తిరు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా ఉదయం భక్తులు సామూహిక పాలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పాలెపు రాముశర్మ వైదిక నిర్వహణలో జరిగిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి తిరుకళ్యాణానికి కంఠేశ్వర సేవా సమితి వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి కన్యాదాతలుగా వ్యవహరించారు.కన్యాదాతలుగా 38 మంది కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాము శర్మ మాట్లాడుతూ సుబ్రహ్మణ్య షష్ఠి రోజున స్వామి వారి పాలాభిషేకం, కళ్యాణంలో పాల్గొన్న వారికి కుజ దోషాలు, పలు రకాల సమస్యలు తొలగిపోతాయని, శీఘ్ర వివాహము, సంతానం కలుగుతుందని తెలిపారు. భక్తులకు సుబ్రహ్మణ్య షష్టి శాశ్వత అన్నదాత గుండేటి నాగరాజు-రాధ దంపతులు అన్న ప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ గురు స్వామి, ప్రధాన కార్యదర్శి తోట రాజు, కోశాధికారి జుంబర్తి రమేష్, ఉపాధ్యక్షులు గట్ల ఆనంద్, నిమిషకవి నాగరాజు, తులసి కృష్ణ, సహాయ కార్యదర్శి కాసు క్రాంతి, గెల్లె శ్రీనివాస్, చలిగంటి వినోద్ కుమార్, గౌరవ సలహా సభ్యులు మరిపెల్లి రవి గౌడ్, గడ్డం మధు, జక్కుల ప్రసాద్ అల్వాల శ్రీనివాస్, బొమ్మ రాజేశం, వాన్కార్ రాజు, కల్లూరి సాయి మరియు అయ్యప్ప దీక్షా పరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా 52వ విద్య వైజ్ఞానిక ప్రదర్శన 2024-25, 12 వ ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ 2023-24 ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతను, విద్యార్థులను ప్రోత్సహించాల్సిన భాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదన్నారు.



చిన్ననాటి నుండే పిల్లల్లో శాస్త్ర సాంకేతికత లో జ్ఞాన సంపాదన తో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకుంటారని తెలిపారు. చిన్న నాటి నుండే ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి అని,అందరూ మూస పద్ధతిలో ఒకే విద్య కాకుండా వారి వారి నైపుణ్యం ఆధారంగా ఉన్నత విద్యను ఎంచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్, డిఈవో రాము నాయక్, రాజమౌళి, రాజశేఖర్, రాజేష్,ఉపాధ్యాయ నాయకులు ఆనంద్ రావు, దేవయ్య, అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన కేంద్రం స్థాపన కోసం భూమి కేటాయించాలి

## - సీఎంకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

**సూర్య జగిత్యాల**

జగిత్యాలలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడానికి భూమి ఇవ్వాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు.జగిత్యాల జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడానికి, మంచి నీటి వనరులు, బహుళ పంటలు పండించడానికి సారవంతమైన భూములు ఇతర దేశాలకు నాణ్యమైన మామిడిని ఎగుమతి చేయడం ద్వారా జగిత్యాల జిల్లాను మ్యాంగో హబ్ అని కూడా పిలుస్తారని అన్నారు. జగిత్యాల జిల్లా వరి, మొక్కజొన్న, ప్యూసెస్, చెరకు, పసుపు, మామిడి, ఆయిల్ పామ్, మిరప, చేపల పెంపకం పశువులు, పాడి ఇతర పశువుల ఉత్పత్తి ఇతర కూరగాయల పంటల వంటి విభిన్న పంటలతో విభిన్నంగా ఉందన్నారు. జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్లో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించడం అవసరం తెలిపారు. చల్ గల్ వలంతరి పొలంలో ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్కు 25 ఎకరాలు ప్రతిపాదించినప్పటికీ, కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడానికి అనువైన 50 ఎకరాలు అందుబాటులో ఉంటుందని వ్యవసాయం, ఉద్యానవనం, వెటర్నరీ గృహ శాస్త్రాలలోని అన్ని వర్గాల రైతులకు ప్రయోజనం చేకూర్చేలా కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడానికి చల్గల్ నుండి 50 ఎకరాల కేటాయించాలని సీఎం కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన కళాకారుడు బోదనపు నటరాజ్

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బోదనపు నటరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన ఎం.బి.ఆర్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్.సతీష్ కుమార్, సినీ యాక్టర్ అండ్ డైరెక్టర్ డాక్టర్. మనోజ్ కుమార్ భాగ్య, సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ పూనం గోయల్,సెనేట్ మెంబర్ డాక్టర్ గణగళ్ల విజయ్ కుమార్ చేతులమీదుగా అందుకున్నాడు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నటరాజ్ విద్యతో పాటు కళారంగంలో విశిష్ట కృషి సల్పినందుకు ఈ డాక్టరేట్ను అందించడం జరిగింది.చిన్నతనం నుండే



పాటలంటే మక్కువతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, గురువుల దీవెనలతో, విద్యలోనూ ఎం.ఎస్.సి.జంతు శాస్త్రం, ఎం.ఏ. తెలుగు, ఎం.ఏ. సమాజ శాస్త్రం, బి.ఇడి., ఎం.ఇడి., ఆహారం మరియు పోషణ కోర్సులు పూర్తి చేసి ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ, అటు కళలోను, ఇటు కులవృత్తిలోనూ ఆరితేరాడు. నటరాజ్ కళారంగంలో జానపద గేయాలు, సామాజిక చైతన్య గీతాలు, ఉద్యమ గీతాలు రాస్తూ రచయితగా, పాటలు ఆలపిస్తూ గాయకుడిగా, లఘు చిత్రాలలో నటిస్తూ నటుడిగా, కళాశాలలో ఉపన్యాసకులుగా, వృత్తి కళాకారునిగా, చిత్రకారునిగా, బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించిన నటరాజ్కు ఈ అరుదైన గౌరవం లభించింది. డాక్టరేట్ అందుకున్న నటరాజ్ తన జీవితంలో మరెన్నో పురస్కారాలను అందుకోవాలని పలువురు కళాకారులు, గురువులు, ఉపన్యాసకులు, మేధావులు, గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

# ఎల్ఓసి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు నిరుపేదలు వైద్య చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సిఎం సహాయ నిధి ద్వారా ఎల్ ఓ సి మంజూరు చేయించారు. జగిత్యాల పట్టణ 29 వార్డుకి చెందిన సునీల్ కు మంజూరైన 2లక్షల 50, అయోధ్య గ్రామానికి చెందిన బి సరోజన 1 లక్ష పదివేలు,జగిత్యాల పట్టణ 35 వార్డు కి చెందిన జి శైలజ 1 లక్ష 50 వేల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు. తక్షణమే స్పందించి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, కౌన్సిలర్లు కుసరి అనిల్, పంబాల రాం కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణకు పాటుపడాలి

**సూర్య బీర్పూర్**



అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ధర్మపురి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనాథ్ అన్నారు. శనివారం బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం కండ్లపల్లి గ్రామంలో గ్రామ ప్రజలతో అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడవులను రక్షించుకోవాలని, అడవికి నిప్పు పెడితే మానవ మనుగడకు ముప్పేనని, అంతేకాకుండా అడవిలో సంచరించే వన్యప్రాణులను వదించరాదని వీటిని అతిక్రమించితే చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వన సంరక్షణ వన్యప్రాణుల రక్షణకు పాటుపడాలని విద్యార్థులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి గంగారం ప్రకాష్, బీట్ అధికారులు బి.నవీన్ కిరణ్ కుమార్, బెస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీసే

## - జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్

**సూర్య జగిత్యాల**



ప్రతి పౌరుడు యూనిఫామ్లేని పోలీసే అని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ అన్నారు. ఓపెన్ హౌస్లో భాగంగా జగిత్యాల పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్ను ఆల్ఫోర్స్ శివవీధి స్కూల్ విద్యార్థులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని అన్ని రికార్డులను చూపిం చి వాటి గురించి తెలిపారు. రిసెప్షన్, క్రైమ్ ఎంక్వైరీ, చార్జి సీటు, ఎఫ్ఐ ఆర్, లా అండ్ ఆర్డర్ ఏ విధంగా చేయాలి పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రజ ల కోసం ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమాలను వివరించారు. మహిళల భద్రత గురించి పోలీస్ డిపార్ట్మెంట్ వారు షి-టీం ను ఏవిధంగా నిర్వహిస్తు న్నారు, వైర్లెస్ కమ్యూనికేషన్ ఏ విధంగా నడుస్తుంది, సైబర్ క్రైమ్స్ ఈ మధ్య ఎలా మోసం చేస్తున్నారు వాటి గురించి ఎమర్జెన్సీ నెంబర్లను తెలియ జేశారు. ఈ సందర్భంగా అత్యవసరంగా 100కు సైబర్ క్రైమ్ షీ టీంలకు 1930 నెంబర్లకు డయల్ చేయాలని వారికి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల టౌన్ ఎస్ఐలు కిరణ్ కుమార్, మన్మధ రావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని సుబ్రమణ్య స్వామి ఆలయంలో శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు వారి వెంట స్థానిక నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కమాటల శ్రీనివాస్, సామల శేఖర్, ముల్లె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
ఆదివారం 8 డిసెంబర్ 2024



# దేశాభివృద్ధిలో మెకానికల్ ఇంజనీర్ల పాత్ర కీలకం

## - మంచి రోబోలను తయారు చేయాలి - సింగరేణి రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశాభివృద్ధిలో మెకానికల్ ఇంజనీర్ల పాత్ర కీలకమని సింగరేణి రెస్క్యూ జీఎం కాంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇన్నోవేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి దేశాభివృద్ధికి తోడ్పడాలని సింగరేణి రెస్క్యూ జీఎం పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా సెంటినరీ కాలనీ లోని మంథని ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న ఆర్థోబోటిక్స్- రోబోటిక్స్ జాతీయ స్థాయి వర్క్ షాప్ శనివారం ముగిసింది. కళాశాల ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో ఎదురవుతున్న సమస్యలను చాలెంజ్ గా తీసుకోవాలన్నారు. ప్రతిభావంతులైన ఇంజనీరింగ్ విద్యార్థులు మైనింగ్ లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించే విధంగా రోబోలను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో పై



కప్పు కూలుతున్న సమయంలో ఉద్యోగులను రక్షించడం, ఫైర్ నుంచి కాపాడడం, విషవాయువుల నుండి బయటకు తీసుకుని రావడం, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా కాపాడే రోబోలను తయారు చేయాలన్నారు. దీని వల్ల విలువైన ప్రాణాలను కాపాడిన వారమవుతారన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులపై అపార నమ్మకం ఉంచుతున్నారని, అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా పనికివచ్చే రోబోలను తయారు చేయాలన్నారు. నేడు ప్రపంచంలో అపారమైన అవకాశాలు న్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని దేశాభివృద్ధికి తోడ్పడలన్నారు. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి క మాట్లాడుతూ ఎలక్ట్రికల్స్, ఎలక్ట్రానిక్స్ను, మెకానికల్లో ఉపయోగించుకోని ఎలా అద్భుతాలు సృష్టించవచ్చునో రెండు రోజులు నిర్వహించిన వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు నేర్చుకున్నారన్నారన్నారు. తక్కువ సమయంలో రోబోలను తయారు చేసిన రెండు గ్రూపులకు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు తయారు చేసిన నాలుగు రకాల రోబోలను అతిథుల ముందు ప్రదర్శించారు. కార్యక్రమంలో చెన్నైకి చెందిన ఇన్నోవియన్స్ టెక్నాలజీకి చెందిన శిక్షకులు సతీష్ వచినాలా, ఫ్యాకల్టీ అడ్వయిజర్ పి స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ లోకేష్, శ్రీనాథ్, జై లావణ్య, ఎం సంగీత, ఇతర కళాశాలలకు చెందిన మెకానికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులని చిన్న చూపు చూడవద్దు

## - వారిని మనలో ఒకరిగా చూసుకోవాలి - దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో సింగరేణి డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

దివ్యాంగులని చిన్న చూపు చూడవద్దు... వారిని మనలో ఒకరిగా చూసుకోవాలని సింగరేణి సంస్థ (ఆపరేషన్స్, ఈ & ఎం) డైరెక్టర్ డి. సత్యనారాయణ రావు అన్నారు. సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీ కాలనీలోని సీ.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ, పరిసర గ్రామాలు, పాఠశాలల నుంచి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, బాల్ ఇన్ ద బాస్కెట్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వ



హించిన సాంస్కృతిక కార్యక్రమాలలో దివ్యాంగులు పాటలు పాడుతూ, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. డైరెక్టర్ (ఈ & ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరూ సమానమని, దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగుల అందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, కార్పొరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డీ.టీ.రావు, సీ.ఈ.ఆర్ క్లబ్ సెక్రటరీ బెల్లం.శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వడ్లకొండ సునీల్ ప్రసాద్, మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కే. వి. నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలకు నిప్పు - పర్యావరణానికి ముప్పు

**- వరి కొయ్యలను కాల్చితే భూసార నష్టం... వాయు కాలుష్యం**

**- వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పంట అవశేషాలకు నిప్పు-పర్యావరణానికి ముప్పు అని పాలకుర్తి మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. మండలంలోని గ్రామ గ్రామాన కోసిన పంట చేనులో పోస్టర్ల ద్వారా రైతులకు వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ అవగాహన కల్పిస్తున్నారు. యాసంగి పంట సాగుకు సిద్ధమౌతున్న రైతులు ప్రస్తుతం కోసిన తర్వాత వరి కొయ్యలను పొలంలోనే కాలుస్తున్నారని అలా చేయడం వల్ల నేల సారం కోల్పోతుందని అన్నారు. పంటలకు మేలు చేసే సూక్ష్మజీవులు నాశనం అవుతాయని, పంట పొలంలోనే వరికొయ్యలు ను మురగబెట్టాలని అన్నారు. భూమిలోనే మురగపెడితే అనేక లాభాలు వస్తాయని, వరి కొయ్యలు కాల్చకుండా భూమిలోనే మురుగ పెడితే పంటకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారని సూచించారు. అదే విధంగా పొలంలో మంటలు వేయడం వల్ల గ్రామాల పొలాల పై నుండి ఉండే విద్యుత్ లైన్లు కు, నీటి పైపులు కు, కరెంటు మోటార్లుకు, పశు - పక్షాదులకు, ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయని గుర్తు చేశారు. గతంలో వరి కోసిన తర్వాత నీరు పెట్టక ఆ వరి కొయ్యలు చనిపోగానే ఆ భూమిని మరోసారి దున్నితే వరికొయ్యలు మొత్తం చనిపోయేవని, దీంతో ఆ పొలంలో పోషకాలతో పాటు కర్బన శాతం పెరుగుతుందని, అంతేకాక ఆ వరి కొయ్యలు కుళ్లిపోయేందుకు ఎకరంలో 150 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా వేస్ట్ డీ కంపోజర్ చల్లడంతో మురిగి నేల సారవంతం అవుతుందని అన్నారు. రైతులు విధిగా వాటిని పాటించి తమ భూసారాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జయ్యారం క్లస్టర్ - మాచర్ల యోజన, ఏఈఓ ఎల్లంపల్లి క్లస్టర్ - బాలురి శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## 1530 కిలోమీటర్ల పాదయాత్ర చేసినందుకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ తాజా, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజ సంపత్ ను బేగంపేట తాజా మాజీ ఎంపీటీసీ మారగోని కరుణ కుమారస్వామి లు



శనివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల 48 రోజుల్లో 1530 కిలోమీటర్లు శబరిమల యాత్ర విజయవంతంగా పూర్తి చేసి వచ్చినందుకు, ఇంటికి ఆహ్వానించి సన్మానం చేశారు.

## ఆటో కార్మికులను ఆదుకోవాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆటో డ్రైవర్లు, కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియన్ జెఏసి అధ్యక్షులు మంద రవి కుమార్ కోరారు. పెద్దపల్లిలో జిల్లాలో శనివారం నిర్వహించిన ఆటోల బంద్ విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆటో సమస్యలపై పరిష్కారం చూపెట్టాలని, లేని యెడల చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని రవికుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట రాజయ్య, అంబాల శంకర్, సదానందం, గాజుల రాజశేఖర్, మట్ట నర్సయ్య, చిలుముల కుమార్, ఎనగందుల నాంపల్లి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. అనంతరం ఆటోల సమస్యలపై పోస్టర్ ఆవిష్కరించారు.

## 170 పోలింగ్ స్టేషన్లు, అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

**- ఎంపీడీఓ శైలజ రాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో 17 గ్రామ పంచాయతీలలో,170 వార్డులు ఏర్పాటు చేశామని ఎంపీడీఓ బద్రి శైలజా రాణి తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల వద్ద, మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం పోలింగ్ స్టేషన్ వివరాలతో కూడిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేశామని ఆమె తెలిపారు. రామగిరి మండలంలో 18,990 పురుష ఓటర్లు, 18,970 మహిళ ఓటర్లు, ఇతరులు ఒక్క ఓటర్ తో కలుపుకుని మొత్తం 37,961 ఓటర్ లు ఉన్నారని ఆమె తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటుపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండల సమైక్య కార్యాలయంలోని జిల్లా సమైక్య సమావేశంలో, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లో భాగంగా సోషల్ వర్కర్ కె.శ్రీనివాస్, సోషల్ వర్కర్ ఐ.నిర్మల, చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ బి. మమత చైల్డ్ హెల్ప్ లైన్, చైల్డ్ రైట్స్ పైన అవగాహన కల్పించారు. జిల్లాచైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ద్వారా బాల్య వివాహాలు మరియు బాల కార్మికులు, బడిబాట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, పారిపోయిన పిల్లలు, లైంగిక వేధింపుల పైన బాలల హక్కులపైన, పిల్లలపై ఆసభ్యప్రవర్తన, ఓపెన్ టెన్త్, దత్తత తదితర విషయాలపైన అవగాహన కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్కి కాల్ చేసి ఆపదలో ఉన్నటువంటి పిల్లలకి సంబంధించిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్1098కి కాల్ చేసి సమాచారం ఇవ్వగలరని సూచించారు.చైల్డ్ హెల్ప్ లైన్ నెంబరు 24 గంటలు మరియు టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. చిన్నపిల్లలతో పనులను చేయించుకోవద్దని, మొబైల్స్కి మరియు సోషల్ మీడియా ఆప్స్కి దూరంగా ఉండాలి అని తెలిపారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కాల్ చేసి ఏదైనా సహాయం పొందవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ రవికుమార్, డిపిఎంఎస్ రవి, తిరుపతి, నాగేశ్వరరావు, సతీష్, జిల్లా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, ఓబీలు, ఏపిఎం హెచ్ది కళ్యాణి పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పై అవగాహన

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల పరిధిలోని జంగంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాల్య వివాహాల పై అవగాహన కల్పించడం జరిగింది. child marriage free bharath 27th నవంబర్ డిసెంబర్ 10th వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామానుజచార్యలు, ప్రొటెక్షన్ ఆఫీసర్ శాంత, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇస్రత్ సుల్తానా,పద్మ ఐసిడిఎస్ అధికారి రమేష్, అంగన్వాడీ టీచర్లు, ప్రధానోపాధ్యాయురాలు శారద, అంగన్వాడీ టీచర్ ఉపాధ్యాయులు పిల్ల , తల్లి తండ్రిలు మొదలగువారు పాల్గొనడం జరిగింది.




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



ఆదివారం 8 డిసెంబర్ 2024 6 పేజీ


# నిజాంసాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం...

## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం.
- టూరిజం ప్రమోషన్‌లో భాగంగా నిజాంసాగర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన మంత్రి



**సూర్య కామారెడ్డి బ్యూరో**

వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజాంసాగర్ ప్రాజెక్టు ను శనివారం సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్ గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను (మిగతా 10లో)



### ప్రజల సౌకర్యార్థం

# ఎస్పీ ఆఫీస్ సెంట్రల్ కాంప్లెంట్స్

## - జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐ.పి.యస్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా పోలీస్ పరిధిలోని కామారెడ్డి , ఎల్లారెడ్డి , బాన్సువాడ డివిజన్ పరిదిలోని అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఫిర్యాదు ఉన్నచో సంబందిత పోలీస్ అధికారులను సంప్ర దించగలరని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐ.పి.యస్., ఆదేశాలు జారీచేయడం జరిగినది. అట్టి ఫిర్యాదుపై చర్యలు తీసుకోనియెడల సంబందిత సి.ఐకి అట్టి ఫిర్యాదు గురించి తెలియజేయగలరు. అక్కడ కూడా చర్యలు తీసుకోని యెడల సంబంధిత డి.ఎస్.పికి అట్టి ఫిర్యాదు గురించి తెలియ చేయగలరు. అక్కడ కూడా తగు చర్యలు తీసుకోనట్లయితే చివరికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సెంట్రల్ కాంప్లెంట్స్ సెల్ నెంబర్ : 87126 86142లి కు ఫోన్ కాల్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని సంప్రదించగలరు. ఇందుకోసం అన్ని పోలీస్ స్టేషన్స్ ముందు భాగంలో ఒక బోర్డు మీద సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ పొందపరుచుతూబోర్డు రూపంలో ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఫిర్యాదు దారులకు సంబంధించిన ఏలాంటి ఫిర్యాదును అయిన సంబంధిత పోలీస్ స్టేషన్స్ యందు సంప్రదించగలరు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదతో మాట్లాడి వారి ఫిర్యా దును త్వరితగతిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారుల కు కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, ఐ.పి.యస్.ఆదేశాలు జారీచేయడం జరిగింది.




# దేశ రక్షణ కోసం సైనికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

## - సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు.సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ (మిగతా 10లో)



# ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**సూర్య మోర్తాడ్**

(వివరాలు 10లో)



# పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సూర్య నాగిరెడ్డిపేట్**



10లో

# 5వేల ఆర్థిక సహాయం అందజేత

**ఆసిఫాబాద్ ,07డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్**



చిరుత పులి దాడిలో ఆసిఫాబాద్ మండలం గంటలగూడెం అటవీ ప్రాంతంలో ఆవు మృతి చెందింది. మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు బానోత్ రాములకు చెందిన పశువులు మేత కోసం అటవీ ప్రాంతానికి వెళ్లగా చిరుత దాడి చేసి ఆవును చంపేసింది. విషయాన్ని అటవీ అధికారులకు తెలుపగా జోడేఘాట్ రేంజ్ అధికారి జ్ఞానేశ్వర్, సెక్షన్ అధికారులు మహేందర్, చంద్రకాంత్, బీట్ అధికారులు సాదిక్, స్వప్న, మారుతీలు అక్కడికి చేరుకొని పరీక్ష చేసి చిరుత పులిగా నిర్ధారించారు. బాధితునికి అటవీశాఖ ఆధ్వర్యంలో 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ ప్రజలు పులి సంచారంకు సంబంధించిన సమాచారం ఉంటే తెలియజేయాలన్నారు. అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పులికి సంబంధించిన సమాచారాన్ని తెలుపుతామని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆనిమల్ ట్రాకర్ సాయితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.


ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య

www.suryaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 08 డిసెంబర్ 2024 , పేజీ 07


# వామ్మో గ్రామ సింహాలు





**◉ మమ్మల్ని మీరేం చేయలేరు ◉ ఎక్కడ చూసినా గ్రామ సింహాలు టీంలే ◉ టీంలను చూశాక ప్రజలు అట్నుంచి వెళ్లాలంటే జంకుతున్న జనాలు ◉ ప్రజల ప్రాణాలతో గ్రామ సింహాల చెలగాటం ◉ ప్రజలు ప్రాణాలను అరచేతి పెట్టుకొని ప్రయాణం ◉ గ్రామ సింహాల బాధను తొలగించాలని ప్రజలు మొర**

**తలమడుగు డిసెంబర్ 7 సూర్య మేజర్ న్యూస్:**

మమ్మల్ని మీరేం చేయలేరు అన్నట్టుగా గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తూ ప్రజలను భయపెడుతూ గ్రామ సింహాలుగా పేరు తెచ్చుకున్న కుక్కలు ప్రజలకే ప్రమాదకరంగా మారడం జరిగింది అది ఎక్కడో కాదు. తలమడుగు మండల కేంద్రంలో యదేచ్ఛగా వందకు పైగా ఊర కుక్కలు గ్రామంలో తిరుగుతూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. (మిగితా..8లో )

# రైతుల ఖాతాలలో

## 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,డిసెంబర్07,సూర్య మేజర్ న్యూస్:**



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 315 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 13 కోట్ల 67 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 315 కొనుగోలు కేంద్రాల ద్వారా 14 వేల 191 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 1 వేయి 859 టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 914 మంది రైతుల ఖాతాలలో 13 కోట్ల 67 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 14 రైస్ మిల్లులకు సి.ఎం. ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

### జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్న

# ప్రజా విజయోత్సవాలు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరకాలం పూర్తవుతున్నందున రాష్ట్రంలో అమలు చేస్తున్న 6 గ్యారంటీలు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలందరికీ తెలిసే విధంగా చేపట్టిన ప్రజా పాలన –



ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక ప్రదర్శనలు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 19వ తేదీ నుండి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులచే నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలు కొనసాగుతున్నాయని, జిల్లాలోని 15 మండలాలలో గల 57 గ్రామాలలో, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో సాంస్కృతిక ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఉద్యోగాల కల్పన, యువ వికాసం, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

### సైబర్ నేరాలపై బ్యాంక్ అధికారులు

# ప్రజలను అప్రమత్తం చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

శనివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజక వర్గం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్టులో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ప్రజలకు అక్షరాస్యతా పై అవగాహన కల్పించేలా వాలంటీర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలు సైతం ఆర్థిక అక్షరాస్యత వైపు అడుగులు వేసేలా వారికి విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలందరికీ రోజు వారి జీవితంలో అవసరమయ్యే ఆర్థిక అంశాల అన్నింటిపై అవగాహనను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలపై బ్యాంకు అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించు అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ( మిగితా.8 లో )

### విద్యావ్యవస్థను బలోపేతం చేసే

# దిశగా కమిషన్ దృష్టి సారిస్తుంది

**- రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 7 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా విద్యా కమిషన్ ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాష్ట్ర విద్య కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్యావ్యవస్థ బలోపేతం, మౌలిక వసతుల కల్పనపై విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో వివిధ యాజమాన్యాల పరిధిలో గల పాఠశాలలను సందర్శించడం జరిగిందని, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతుల కల్పన అంశాలపై రాష్ట్రమంతా పర్యటించి ప్రభుత్వానికి నివేదికలు అందించడం జరుగుతుందని తెలిపారు. సుమారుగా 600 గురుకులాలు ప్రైవేట్ భవనాలలో కొనసాగుతున్నాయని విద్య కమిషన్ దృష్టికి వచ్చిందని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతం కొరకు డి. ఎస్. సి. ద్వారా ఉపాధ్యాయులను నియమించడం, సబ్జెక్టుల వారీగా బోధించేందుకు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ( మిగితా... 8లో )

సూర్య
ఆదివారం 08 డిసెంబర్ 2024

# వామ్మో గ్రామ సింహాలు



**మొదటి పేజీ తరువాయి...**

ఒకటి రెండు తిరిగితే పర్లేదు కానీ 50కి పైగా ఊర కుక్కలు కలిసికట్టుగా తిరుగుతూ ప్రజలపై మెరుగుతూ భయపెడుతున్నాయి. చిన్నారులపై వృద్ధులపై గతంలో కూడా ఈ గ్రామంలో దాడులు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం ఓ విద్యార్థి పై మీద పడి చెవిని కొరికేయడంతో పాలు కడుపుపై, తొడలపై కండరాలను తీసేలా ప్రయత్నించాయి. దగ్గర్లో ఉన్న స్థానికులు గమనించి కుక్కల పైకి స్థానికులు వెళ్లడంతో పారిపోయాయి. ఆ బాబు వెంటనే ఆసుపత్రికి వెళ్లడంతో బాబుకి గాయాలతో మాత్రమే బయటపడ్డాడు లేకపోతే ప్రాణాలపైకి వచ్చేది. కొన్ని గ్రామాలలో బైకులపై వెళ్తున్న ప్రయాణికులను సైతం వెంబడిస్తూన్న సమయంలో బండి పైనుంచి పడి గాయాల పాలు అయిన రోజుల కూడా ఉన్నాయి. ఈ గ్రామమనే కాదు తలమడుగు మండలంలో చాలా గ్రామాలలో కుక్కల బెడత ఎక్కువ ఉన్న ప్రజలకు హాని కలిగిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమే, ఇండ్లల్లో వచ్చి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇంటి యజమానులు వాటిని తరిమేసిన మళ్లీమళ్లీ వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తెల్లవారుజామున రాత్రి సమయాల్లో ఒంటరిగా వెళ్లాలంటేనే భయం భయంగా ఉంటుంది. ఎక్కడ కుక్కలన్నీ కలిసికట్టుగా పైకి వచ్చి ప్రాణాలపైకి తెచ్చుకోవడం ఎందుకని గ్రామస్తులు సరిగ్గా పనులు కూడా చేయలేకపోతున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడదను తగ్గించే ప్రయత్నాలు చేస్తారో లేదా మరికొంతమందిపై దాడి చేశాక వాటిపై దృష్టి పెడతారో వేచి చూడాల్సిందే.

### విద్యావ్యవస్థను బలోపేతం చేసే

## దిశగా కమిషన్ దృష్టి సారిస్తుంది

### - రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేశ్వర్

**మొదటి పేజీ తరువాయి...**

అన్ని జిల్లాలకు రెగ్యులర్ జిల్లా విద్యాధికారులను నియమించేందుకు కమిషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడంతో పాటు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను పరిశీలించడం జరుగుతుందని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేట్, కార్పొరేట్లకు ధీటుగా నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందేలా, వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నియామకమైన ఒప్పంద ఉద్యోగులను వెంటనే తొలగించాలి

**ఉట్నూర్ డిసెంబర్ 07 సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో అక్రమ సిఆర్టిలు అలాగే ఇతర కాంట్రాక్ట్ ఉద్యోగాలు అక్రమంగా పొందిన వారిణి వెంటనే తొలగించాలని గిరిజన విద్యార్థుల సంఘం నాయకుడు



జాదవ్ సోమేశ్ అన్నారు. శనివారం ఆయన ఉట్నూర్ లో మాట్లాడుతూ గతసంవత్సరం విడుదల చేసిన నోటిఫికేషన్తో అధికారులు గుట్టు చప్పుడు కాకుండా సిఆర్టిల ఉద్యోగాలను అక్రమంగా భర్తీ చేస్తున్నారని దానిని వెంటనే నిలిపివేసి గిరిజన అభ్యర్థులతో సిఆర్టిలను భర్తీ చేయాలన్నారు. అలాగే ఇతర శాఖలో కూడా అక్రమా నియమకాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు నిజనిర్ధారణ చేసి గిరిజన ఆదివాసీ విద్యార్తులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

### -మండల విద్యాధికారి మధుకర్

**జైనూర్ డిసెంబర్ 7 మేజర్ సూర్య న్యూస్**

జైనూర్ మండల విద్యాధికారి మధుకర్ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు. శనివారం మండలంలోని ఉషేగావ్, పట్నపూర్, గూడామామ్డ, జండగుడా, గ్రామాల్లోని పాఠశాలలను తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అలాగే ప్రతి రోజు మేను ప్రకారం ఆహారం ఇవ్వాలన్నారు.

# గురుకుల వ్యవస్థ చిన్నభిన్నం

### - విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి
### - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు
### - బీఆర్ఎస్ ఛలో గురుకుల బాట

**లక్షెట్టిపేట,డిసెంబర్ 7,సూర్య మేజర్ న్యూస్**

గురుకుల విద్యావ్యవస్థను కాంగ్రెస్ సర్కార్ గాలికొదిలేసిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర



నాయకులు నడిపెల్లి విజిత్ రావు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను స్థానిక నాయకులతో కలిసి అయన సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో, బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో తనిఖీ చేశామని, నడిపెల్లి దివాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, స్కూలు కట్టించి మంచి వసతులు కల్పించామని, కాంగ్రెస్ సర్కార్ కనీసం మెయింటైన్ చేయాలేక పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలల యొక్క భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11 నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో దాదాపు 50 మంది విద్యార్థులు వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకుల పాఠశాలలో శైలజ అనే విద్యార్థిని కలుషిత ఆహారం తిని 21 రోజులు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం జరుగిందని అయన గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో గురుకుల పాఠశాల నిర్వహణలో పేద వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో ఉన్న పేద విద్యార్థుల కోసం 11 వందల గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. అన్ని వర్గాలకు నాణ్యమైన విద్యను అందించాలని ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాల వ్యవస్థను చిన్న భిన్నం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ కంకణం కట్టుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాలల యొక్క వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గురుకులాల్లో నాణ్యమైన భోజనం, విద్య అందకా విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ఈ పురుగులు అన్నం తినలేమని ప్రశ్నిస్తున్న పరిస్థితి దాపురించిందన్నారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఒక్క విద్యార్థి మరణించిన సంఘటన ఉందా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయన వెంట మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



### సైబర్ నేరాలపై బ్యాంక్ అధికారులు

# ప్రజలను అప్రమత్తం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వాలు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని రైతులు మహిళలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకునేలా వారికి వివరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ, ముద్ర, పీఎంఈజీపి, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్



యోజన, పిఎం ఎఫ్ఎంఈ, ఇతర వ్యవసాయ రుణాలపై రైతులకు, ప్రజలకు అవగహన కల్పించారు. రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది వ్యవసాయం, వాటి అనుబంధ రంగాలైన డెయిరీ, కోళ్లు, చేపల పెంపకం వంటి రంగాలలో, కుటీర పరిశ్రమ, వ్యాపార, కుల వృత్తులలో అభివృద్ధిని సాధించవచ్చునని తెలిపారు. ప్రభుత్వాలు అందించు వివిధ రకాల బీమా సదుపాయాలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళలకు పొదుపు ఆవశ్యకతను వివరించాలని సూచించారు. అదే విధంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్ మాట్లాడుతూ, ప్రజలకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన పెంపొందించేందుకు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీడ్స్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, బీమా సదుపాయం, తదితర బ్యాంక్ సేవలు, అంశాలపై విస్తృత అవగాహన కల్పిస్తారని తెలిపారు. అంతకుముందు వీడ్స్ స్వచ్ఛంద సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పార్థసారథి ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకు సేవల వినియోగంపై ఏరియా కోఆర్డినేటర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కరదీపిక లను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో అరుణ, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ సంతోష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నరేష్, అధికారులు, సిబ్బంది, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

### - చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి, డిసెంబర్ 7, సూర్య మేజర్ న్యూస్.**

చెన్నూరు నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. శనివారం మందమర్రి మండలంలో పర్యటించి ఒక కోటి 20 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులు, ఒక కోటి 57 లక్షల ఈజిఎస్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పొన్నారం గ్రామంలో 25.89 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, జిల్లా పరిషత్ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి రైతు రుణమాఫీ ఒకే దఫాలో రెండు లక్షల రూపాయల రైతు రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను జనవరి నుంచి అందించేందుకు సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందిస్తున్నారని, చెన్నూర్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మాజి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాంచందర్, మండల ఇన్చార్జి కాడారి జీవన్ కుమార్, మండల నాయకులు ఓడ్నాల కొమురయ్య, గ్రామ కమిటీ నాయకులు మాసు సంతోష్ కుమార్, రాజలింగు, బేర సమ్మయ్య, బొజ్జ రాములు, కుంటాల పోచయ్య, కోలా భూషణం, అనిల్, రవి, వినయ్, చిందం శంకర్, కురిమిళ్ల శంకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## - రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.

**సూర్య నాగిరెడ్డిపేట్**



పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.ఆయన శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలిసి పోచారం ప్రాజెక్టు ను సందర్శించారు. పోచారం ప్రాజెక్టు ను సందర్శించెందుకు దూర ప్రాంతాల పర్యటకులు వస్తుంటారని, ఈ ప్రాజెక్టును పర్యాటకంగా ఎందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. మంత్రి ప్రాజెక్టు అందాలను తిలకించెందుకు గాను పర్తాటక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బోటును అధికారులు తెప్పించారు. ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ,జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు బోటులో షికారు చేసి ప్రాజెక్ట్ అందాలను తిరిగించారు.అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకు శాఖ ద్వారా రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావును అడిగినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయం వద్ద సుమారు 25 లక్షల రూపాయలతో త్రాగునీటి ట్యాంకు నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపడత మన్నారు. పోచారం ప్రాజెక్టు పర్యాటక రంగంగా అభివృద్ధి తోపాటు, లింగం పేట మండల కేంద్రంలోని నాగన్న బావి, తాండూర్ త్రిలింగేశ్వర ఆలయా న్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు, ఎల్లారెడ్డి ఆర్డీవో మన ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కిష్టయ్య , తాండూరు సొసైటీ అధ్యక్షులు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రాంచంద్రా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు

**సూర్య మోర్తాడ్**



స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారి 25 లక్షల మంది రైతులకు రెండు విడతల్లో రెండు లక్షల రుణమాఫీ చేసి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులు, మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. రెండు లక్షలకు పైగా ఉన్న రైతు రుణమాఫీ కూడా తొందరలో మాఫీ చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వరివేస్తే ఉరి అని చెప్పి రైతులను అయోమయంలో పడేసిందని, కానీ మా ప్రభుత్వం క్వింటాలు వరి ధాన్యానికి 500 అదనపు బోనస్ డబ్బులు చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచిందన్నారు. అంతేకాకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తూ 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి సుమారు పదివేల రూపాయలు ఆదా అవుతుందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి రైతుల మన్ననాలు పొందిన ప్రభుత్వం అన్నారు. సమీకృత గురుకుల విద్యాలయాల ఏర్పాటు ద్వారా విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆహార, కాస్మోటిక్ బిల్లులు 40 శాతం పెంచి విద్యార్థుల సౌకర్యాలు మెరుగుపరిచామన్నారు. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాలకు, పారిశ్రామిక వేత్తలకు రుణాలు పొందే విధంగా అవకాశం కల్పించామన్నారు. గతంలో ధరణి పోర్టల్ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సమస్యల సుడిగుండంలో రైతులు ఎన్నో అవస్థలు పడ్డ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఎన్ఐసి జాతీయ సంస్థకు అప్పగించడం ద్వారా అవినీతిని పారద్రోల గలిగామన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రితో పాటు మంత్రులను, ఎమ్మెల్యేలను స్వేచ్ఛగా కలుసుకునే అవకాశం కల్పించామన్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా గతంలో ఐదు లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయాలు ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 లక్షల వరకు పెంచామన్నారు. నియోజకవర్గానికి గాను 3500 నుండి 4500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వారి కుటుంబ పాలన వల్ల 10 సంవత్సరాల్లో వారి కుటుంబమే బాగుపడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసమే అనునిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజల బాధ్యత తీసుకొని ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు గంజాయి, రౌడీయిజం అరాచక శక్తుల ఆటలు కట్టించి నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉండేటట్లు చూడడంలో విజయం సాధించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ముందుకు వెళుతూ వారికి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిల పనిచేస్తూ నియోజకవర్గం పరిధిలో కృషి చేస్తున్న తీరు చూస్తే చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మండల స్థాయి నాయకులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు మున్సిపల్ చైర్మన్ పద్మశ్రీకాంత్ వినతి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి మొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని, ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కౌన్సిలర్లు ఘన స్వాగతం పలికారు, అనంతరం మంత్రి జూపల్లి కి ఎమ్మెల్యే మదన్ హన్ కు శాలువా తో సన్మానం చేశారు, అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావ్ కు మున్సిపాలిటీ సమస్యల ను వివరించారు అనంతరం వినతిపత్రం సమర్పించి ఎల్లారెడ్డి మునిసిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి ఎల్లారెడ్డిలో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారానికి సహకరించాలని వెనుకబడ్డ ఎల్లారెడ్డి ప్రాంతం ఇప్పుడిప్పుడే ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఎల్లారెడ్డి మున్సిపాలిటీకి అధిక నిధులు కేటాయించాలని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కోరారు. అందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించే త్వరలోనే మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని రకాలుగా ధనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే మదన్మోహన్ కు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు తెలియజేశారు ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు

## నిజాంసాగర్‌కు పూర్వ వైభవం తీసుకువస్తాం

(6 పేజి తరువాయి)

సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ., ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, నీటి పారుదల శాఖ అధికారులు, పర్యాటక శాఖ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం సైనికులు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు

(6 పేజి తరువాయి)

మాట్లాడుతూ, వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మి, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న నాయకులు

**సూర్య బిక్కనూర్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా, ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిపేట జిల్లా అక్బర్పేట్ మండలం కూడ వెల్లి రామలింగేశ్వర ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ రామలింగేశ్వరుని దయ ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పట్టణ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి. మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఊరుదొండ నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంకం రాజు ఉన్నారు

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**సూర్య మాక్లూర్**

పోయిన సెల్ ఫోన్ ను వెతికి పట్టుకున్న పోలీసులు శనివారం బాధితునికి అప్పగించారు.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సాట్లాపూర్ తండాకు చెందిన బాధవత్ రవీందర్ సెల్ ఫోన్ పోయిందని గత నెలలో మాక్లూర్ ఠాణాలో ఫిర్యాదు చేయడం జరిగింది.వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుడి పేరు,చిరునామా,గుర్తింపు పత్రం,ఓటీపీ కోసం ఫోన్ నంబరు ను ఫిర్యాదులో పొందుపర్చాలని సూచించారు.ఆయా వివరాలతో పోర్టల్లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి,ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.ఐఎంఈఐ నంబరు సహాయంతో సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని బాధితుడికి తిరిగి అప్పగించినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అజ్మాత్ పాల్గొన్నారు.



# దేశానికే తెలంగాణ పోలీస్ వ్యవస్థ ఒక రోల్ మోడల్

- శాంతి భద్రతల కాపాడటంలో జిల్లా పోలీసు యంత్రాంగం ముందంజలో ఉంది
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-2024 సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా పోలీస్ డే
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ విభాగాల స్టాల్స్, జాగిలాల ప్రదర్శన

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పోలీస్ డే కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,పోలీస్ అధికారులు,విద్యార్థిని విద్యార్థులు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నేరాలు అరికట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.ఏ ఉద్యోగంలోనైనా సెలవులు ఉంటాయి కానీ పోలీసులు వారికి సెలవు లేకుండా నిరంతరం కష్టపడతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజల అభ్యున్నతికి, ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని,ఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే ప్రజా సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడటంలో ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందు ందన్నారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత





పౌరులు కాబట్టి వారికి సమాజంపై,పోలీస్ శాఖ పై అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆయుధాలు వాటి పని తీరు, నేరాలు చేధించడం, డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్,ఆకతాయిల భారతం పట్టె షీ టీం, అల్లర్లు జరిగినప్పుడు చదరగొట్టే వాహనాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం పట్ల ఎస్పీ ని అభినందించారు.

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ విభాగాల స్టాల్స్‌ను సందర్శించడం జరిగిందని, పోలీస్ శాఖ ఉపయోగిస్తూన శాంకేతిక పరిజ్ఞానం గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు.

**- ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ**

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సందర్భంగా పోలీస్ డే నిర్వహించడం జరిగిందని,అందులో భాగంగా హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు పని తీరు, డిజాస్టర్ రెస్పాన్స్ టీం,బీడీ టీమ్, పోలీస్ స్టేషన్ పని తీరు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం పని తీరు, పోలీస్ శాఖలో వినియోగిస్తున్న కమ్యూనికేషన్, ఫ్రింగర్ ప్రింట్ ,ఐటీ సెల్, సైబర్, గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, అల్లర్లు జరిగిన సందర్భంల్లో వినియెగించే వాహనాల కు సంబంధించిన వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి అవగహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ లు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు

- పట్టణ మహిళా పొదుపు సంఘాలకు బ్యాంకు లీకేజీ కింద రూ.5,63,50,000 వేల చెక్కు పంపిణి
- మహిళా శక్తి గ్రూపులకు పంపిణీ రూ. 68 లక్షల చెక్కు పంపిణీ
- రూ. 35 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
- 557 మంది అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్‌లు, పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**

పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ కార్యక్రమాన్ని అధికారులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద నిర్వహించిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుండి బయలుదేరిన ర్యాలీని లక్ష్మణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ నంది కూడలి, గాంధీ కూడలి, హనుమాన్ విగ్రహం, చింతామణి చెరువు కట్ట మీదుగా తరలివెల్లి మార్కెట్ సభాస్థలికి చేరుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను వారు ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా మంజూరైన 511.50 లక్షల చెక్కును లబ్దిదారులకు పంపిణీ చేశారు. 35 లక్షల విలువగల 35 కళ్యాణలక్ష్మీ చెక్కులను అర్హులైన








లబ్ధిదారులకు అందజేశారు. ధర్మపురి మండలానికి చెందిన 557 మంది అంగన్వాడి విద్యార్థులకు యూనిఫారాలు, పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు పలువురిని ఆలరించాయి.

**- ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

ధర్మపురి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవాలలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ధర్మపురి నియోజక వర్గానికి సంబంధించి నైట్ కాలేజీని పునః ప్రారంభించడం జరిగిందన్నారు. శేగ్యాం భూ నిర్వాసితులకు 18 కోట్ల రూపాయల పరిహారాన్ని మంజూరు చేయించడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు టిఎఫ్ఐడిసి కింద రూ. 15 కోట్లు మంజూరు చేయించడం జరిగిందని, దానికి సంబంధించి టెండర్ ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరు కావడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి నవోదయ కలశాల కూడా మంజూరుకు సంబంధించి మౌఖిక ఆదేశాలు రావడం జరిగిందని త్వరలోనే అధికారికంగా ప్రకటన చేస్తామని అన్నారు. 2027లో జరగనున్న పుష్కరాలను ఎక్కడ ఎటువంటి ఇబ్బందీ కాకుండా అత్యంత గొప్పగా నిర్వహిస్తామని దానికి సంబంధించి పార్టీలకతీతంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి సూచనలు సలహాలు స్వీకరిస్తామని అన్నారు. ధర్మపురి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, ఆర్టీవో మధుసూదన్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, ఎంపీడీవో, ఎంపీవో, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న హైకోర్టు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి

**సూర్య వేములవాడ**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని శనివారం హై కోర్టు జస్టిస్ ప్రతాప వెంకట జ్యోతిర్మయి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. జస్టిస్దంపతులకు వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి పూల మొక్క అందించి స్వాగతించారు.ఆలయ సంప్రదాయం ప్రకారము హైకోర్టు జస్టిస్ కుటుంబంనకు అర్చకులు పూర్ణకుంభం స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణమండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు. ఆలయ ఏ ఈఓ శ్రవణ్ కుమార్ జిల్లా జడ్జి దంపతులకు శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట సిద్దిపేట జిల్లా ప్రిన్సిపల్ జడ్జి సాయి రమాదేవి ఉన్నారు.

## జగిత్యాలలో కల్తీపాల దందా

- ఓ నిర్వాహకుడిని పట్టించిన బాధితులు
- విచారణ జరుపుతున్న ఫుడ్ సెఫ్టీ ఇన్‌స్పెక్టర్ అనూష

**సూర్య జగిత్యాల**



రోజు పాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు సూచిస్తారు కానీ ఆ పాలనే తాగి జగిత్యాలలోని ఓ కుటుంబం అనారోగ్యంతో మంచం పట్టారు. వివరాల్లోకి వెళితే జగిత్యాల పట్టణంలోని సాయిరాంనగర్‌కు చెందిన లావణ్య అనే మహిళ ఓ పాలు పోసే వ్యక్తి వద్ద పాలు తీసుకుని కుటుంబం అంతా తాగుతున్నారు. వాటిని తాగిన నుంచి అయితే కొద్ది రోజులుగా అనారో గ్యంతో బాధపడుతున్నారు. అనుమానం వచ్చిన బాధితులు పాలను గమని ంచేందుకు మూడు రోజులు నిలువ ఉంచారు. అయినా పాలు పగలకుండా ఉండటంతో నిర్వాహకుని నిలదీశారు. అతన్ని శనివారమ్ మున్సిపల్ అధి కారులకు పట్టించారు.ఈ ఘటనపై ఫుడ్ సెఫ్టీ ఇన్‌స్పెక్టర్ అనూష పాల షాంపిల్లను తీసుకుని ల్యాబ్ పంపారు. విచారణ జరుపుతున్నామని బాధ్యుడి పై కఠిన చర్యలు తీసుకుంటానని ఇన్‌స్పెక్టర్ అనూష తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన పల్లపు గంగయ్య, అదే గ్రామానికి చెందిన మామిడి మొండయ్యలు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తమ ట్రాక్టర్లతో ఇసుకను శుక్రవారం రాత్రి తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఆయా ట్రాక్టర్ల యజమానులు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి శనివారం తెలిపారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధి. లోని కొత్తపల్లిలోని నాగేంద్ర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు భాస్కర శర్మ కళ్యాణోత్సవాన్ని సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో సుబ్రమ ణ్య స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. శనివారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు కళ్యాణోత్సవంలో పాల్గొని దేవుని ఆశీస్సులను పొంది ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.

## చికిత్స పొందుతూ యువతి మృతి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఎల్కపెల్లి శిరీష (22) అనే యువతి పురుగుల మందు త్రాగి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం చల్లూరు గ్రామానికి చెందిన ఎల్కపెల్లి లక్ష్మి - రాముల కూతురు శిరీషను జమ్మికుంట మండల కేంద్రానికి చెందిన మైస శ్రీనాథ్ తల్లిదండ్రులు శిరీషను పెళ్లి చేసుకుంటామని ఇంటికి తీసుకెళ్ళి సంవత్సరం తర్వాత శారీరకంగా, మానసికంగా వేధించడంతో మృతురాలు పుట్టింటికి చేరుకొని జీవితం పై విరక్తి చెంది గురువారం గడ్డి మందు త్రాగాగ గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మైస శ్రీనాథ్, మైస సుశీల, మైస సారయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.